www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి | మంగళవారం 13, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 232 | పేజీలు: 08 | వెల: 5/-

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

- డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్త ర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది



మిగతా 2లో..



## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

- ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి
- అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా చూడాలన్నారు. యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లా డుతూ.. వాహనంపై చలాన్ పడిన

మిగతా 2లో..

- వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం
- రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు
- టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్



## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన

మిగతా 2లో..



# దివ్యాంగులకు సహకారం..

- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సిఎం రేవంత్
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- ప్రభుత్వోద్యోగులూ జర జాగ్రత్త.. ఆ సొమ్ములు
- తల్లిదండ్రుల ఖాతాల్లో వేసేలా చట్టం తెస్తాం: సీఎం రేవంత్
- దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): తల్లిదండ్రుల బాగోగులను చూసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రభుత్వోద్యోగుల జీతాల్లో 10 శాతం కోత వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాంటి వారి వేతనం నుంచి ఈ మొత్తాన్ని కట్ చేసి, తల్లిదండ్రులకు అందించేలా చట్టం చేస్తామని తెలిపారు. సోమవారం ఆయన ప్రజాభవన్‌లో బాల భరోసా పథకం, వయోవృద్ధుల ప్రణామ్ డే కేర్ సెంటర్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో నిలబడేలా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వారికి రూ.50 కోట్లతో సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. విద్య, ఉద్యోగాల భర్తీలో దివ్యాంగుల కోటాను అమలు చేస్తున్నామని, దివ్యాంగుల వివాహానికి రూ.2 లక్షల ఆర్థిక సాయాన్ని అందించాలని నిర్ణయించామని తెలిపారు. క్రీడల్లో దివ్యాంగులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పారాలింపిక్స్‌లో విజయం సాధించిన అమ్మాయికి ఉద్యోగం ఇచ్చామన్నారు. అన్ని రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా మన్ననలు పొందిన కేంద్ర మాజీ మంత్రి, దివంగత జైపాల్‌రెడ్డి దివ్యాంగులకు ఒక స్ఫూర్తి అని సీఎం అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్లలో కో-ఆప్షన్ సభ్యులుగా ఒక ట్రాన్స్‌జెండర్‌ను నామినేట్ చేయాలని యోచిస్తున్నామని తెలిపారు.

తద్వారా వారి సమస్యలపై మాట్లాడుకునే అవకాశం కలుగుతుందన్నారు. వయోవృద్ధులకు ప్రభుత్వమే కుటుంబంగా మారి ప్రణామ్ పేరుతో డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని రేవంత్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ప్రతి నెలా వారి జీతంలో 10 శాతం తల్లిదండ్రులకు అందించేలా చట్టం తెస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ నూటికి నూరు శాతం వైద్యం అందించాలన్నదే తమ విధానమని, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆరోగ్య విధానాన్ని తీసుకొస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ధర్మ గంట ఉందని, ఎవరు

మిగతా 2లో..

## నాణ్యత విషయంలో రాజీపడొద్దు

- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న 22 వస్తువులతో కూడిన కిట్ కు సంబంధించి నాణ్యత విషయంలో రాజీపడొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి నివాసంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల విద్యార్థులకు అందించే వస్తువులకు సంబంధించి

మిగతా 2లో..

## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

- పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్పన్ ములుగు డిపిఆర్ఓ రఫీ తదితరులు

మిగతా 2లో..



## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

- ఎరువులు ఇవ్వలేని వాడు ఏం ఉద్ధరిస్తాడు..?
- గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం
- ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

మహబూబ్‌నగర్,జనవరి12(వార్త వేదిక సూర్య): అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

మిగతా 2లో..



## జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు


- పక్కాగా పనిదినాలు..కూలీ అమలు
- గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ
- వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు
- పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా
- ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్

హైదరాబాద్,జనవరి 12(వార్త వేదిక సూర్య): వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు.

మిగతా 2లో..




## భారత్ మాకు నిజమైన భాగస్వామి


- నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే
- అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జనవరి12(వార్త వేదిక సూర్య): భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. 'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం విషయంలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. ఈనెల 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కావాల్సి ఉందని వెల్లడించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు.

## నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్

- సుప్రీంలో పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ
- సుప్రీం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అధికారిక ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి12 (వార్త వేదిక సూర్య): నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ ఆఫ్ చేసినట్లుగా ధర్మాసనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్



సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం

మిగతా 2లో..



## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

- విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి
- తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన
- కేటాయింపులకు మించి వాడారదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

న్యూఢిల్లీ,జనవరి12(వార్త వేదిక సూర్య): పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.. ఈ విచారణకు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నల్లమల సాగర్

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించనున్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.

## అబద్దపు హామీల అధికారానికి రెండేళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసిండ్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళ్లు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు.నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసిండ్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు. ఒక్క మహబూబ్‌నగరే కాదు నారాయణపేటగానీ, జడ్చర్ల అభివృద్ధిగానీ, రహదారుల విస్తరణగానీ, లవోర్లుగానీ, రహదారుల వెంట వీధి వ్యాపారుల కోసం కట్టిన స్ట్రీట్ వెండింగ్ జోన్‌లుగానీ నాడు మనం చేసిన అభివృద్ధికి నిదర్శనం' అన్నారు.

## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరించడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.

## దివ్యాంగులకు సహకారం..

(మొదటి పేజీ తరువాయి)

ఏ సమస్యలు చెప్పినా విని పరిష్కరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు రెట్రోఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాలు, బ్యాటరీతో నడిచే ట్రైసైకిళ్లు, బ్యాటరీ వీల్ చైర్లు, ల్యాప్‌టా?పలు, వినికిడి యంత్రాలు, మొబైల్ ఫోన్లు, ఇతర అత్యాధునిక పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు.




**మాది మనసున్న ప్రభుత్వం: భట్టి**

తమది మనసున్న ప్రభుత్వమని, అందుకే సమాజంలోని అన్ని రకాల సమస్యలకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ పరిష్కారం చూపిస్తూ ముందుకు వెళుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. సంక్షేమం అంటే గతంలో కొన్ని శాఖలకే నిధులు మంజూరు చేసేవారని, తమ ప్రభుత్వం దివ్యాంగులతో పాటు అన్ని శాఖల సంక్షేమానికీ నిధులు కేటాయిస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో వికలాంగుల కార్పొరేషన్‌కు రూ.64 కోట్లు కేటాయిస్తే.. కాంగ్రెస్ రెండేళ్లలోనే రూ.100 కోట్లు కేటాయించిందని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య చెప్పారు. తొలి విడతగా 8 వేల మంది దివ్యాంగులకు పరికరాల పంపిణీని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారని.. నెల రోజుల్లోపు మిగిలిన అందరికీ పంపిణీ పూర్తిచేస్తామని తెలిపారు.

## నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## నాణ్యత విషయంలో రాజీపడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ పై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు కిట్ అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో ఖర్చుకు వెనకాడొద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని తెలిపారు. యూనిఫామ్ తో పాటు 21 వస్తువులతో కూడిన కిట్ ను విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

స్కూల్ బెల్ట్, టై, షూస్, స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర వస్తువులను అందించేందుకు అవసరమైన ప్రొక్యూర్మెంట్ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులకు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్, సిఎం సెక్రటరీ వేముల శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

### బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం



**కోల్‌కతా:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.



## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాల న్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయిం చడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అశాస్త్రీయంగా జిల్లాల విభజన

(మొదటి పేజీ తరువాయి)

ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక




సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బ్జడెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారదులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ÷ల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు.

ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం. ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

## జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

లింక్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా సుప్రీంలో తెలంగాణ సర్కార్ రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సీజేఐ ధర్మాసనం సూచించింది. మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవాలని కూడా మార్గ నిర్దేశం చేసింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు.పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుం టున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల



వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది.కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## యూరియా వాడకం తగ్గించండి

### ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది

### రైతులకు మంత్రి తుమ్మల సూచన

### డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి

**ఖమ్మం,జనవరి12(వార్త వేదిక సూర్య):** పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యూరియా వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినయోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగుల మందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా



వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.







## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం వేడుకలు

**ఆత్మకూరు (ఎం), జనవరి 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవాన్ని మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి వార్డ్ సభ్యులు కొంగరి పుష్పలత పరశురాములు, తవిటి శైలజ రాజు, రంగ సంధ్యారాణి శ్రీనివాస్, బూడిద శేఖర్, ఎలగందుల సైదులు, కూరెల్ల అనిల్, గట్టు విశాల్, రాగటి మచ్చగిరి యువజన మండలి సభ్యులు కోరే అయ్యాలం, కోరే కుమార్, మజ్జిగ రాంబాబు, ఉగ్గె నరేష్, బండ శివాజీ, మల్ల క్రాంతి, పంజాల వివేకానంద, కోరే మహేష్, లోడి మహేష్, మరాఠీ శివ, కోరే హరీష్, డబ్బేటి శివ, లోడి ప్రదీప్, మరాఠీ దుర్గరాజు, బుషిగంపల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో యువజన దినోత్సవం


**ఆత్మకూరు (ఎం), జనవరి 12(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా



ఆత్మకూర్ గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద 164వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, కార్యదర్శి అంబోజు శేఖర్, వార్డ్ మెంబర్లు బూడిద శేఖర్ గౌడ్, రాగటి మత్స్యగిరి, గట్టు విశాల్, ఎలగందుల సైదులు, కొంగరి పుష్ప, రంగా సంధ్యారాణి, తవిటి శైలజ, కూరెళ్ల అనిల్, గ్రామ కారోబార్ కూరెళ్ల కిష్టయ్య, సిబ్బంది కలవాల లక్షమయ్య, ఉగ్గే నరేష్,మజ్జిగ రాంబాబు ,తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిల్క్ యారన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**భూదాన్ పోచంపల్లి జనవరి 12 ( వార్తా వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని సిల్క్ యారన్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన అధ్యక్షుడిగా సురపల్లి రవీందర్, ఉపాధ్యక్షులుగా నామాల కృష్ణమూర్తి, గుర్రం కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి స్వామి, సహాయ కార్యదర్శిగా ఇంజమూరి ఆంజనేయులు, కోశాధికారిగా భోగ సూర్యనారాయణ, డైరెక్టర్లుగా తాటి శ్రీహరి, రచ్చ భాస్కర్, గుండు సూర్య నారాయణలు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత



శ్రీరాములు , జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు, నాయకులు, భారత లవ కుమార్, తడక రమేష్, భారత వాసుదేవ్,సీత సత్యనారాయణ, సమక్షంలో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం శాయశక్తులకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి జనవరి 12 ( వార్త వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం



స్వామి వివేకానంద స్వామి 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు గుణిగంటి మల్లేష్ గౌడ్ , అంకం యాదగిరి, మాజీ అధ్యక్షులు భోగరఘు, వంగూరి పెంటయ్య,చేరాల చిన్న నరసింహ, ప్రతినిధులు బుచ్చి బాబు, జానకి రాములు, శివకుమార్, బాలాజీ , బ్రహ్మచారి, కార్తీక్ , ప్రభాకర్, అంజయ్య , వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (వార్త వేదిక సూర్య):**
మండలంలోని దేశ్ ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను తెలిపే రంగురంగుల రంగవల్లులు, కీర్తనలు, సాంప్రదాయ వంటకాలు, పతంగి పోటీలతో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు ప్రసంగిస్తూ.. సంక్రాంతి అంటేనే రైతుల పండుగని తెలిపారు. మన పండుగల్లోని విశిష్టతను, శాస్త్రీయతను విద్యార్థులు గుర్తించాలని సూచించారు. ఈ సమయంలో రైతు లోకం పంట చేతికొచ్చిన ఆనందంలో ఉంటుందని చెప్పారు. సంక్రాంతి పర్వ దినాల్లో పల్లెటూళ్లు ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉంటాయని అన్నారు.

### కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం

సంక్రాంతి సంబరాలతో విశ్వవిద్యాలయ ప్రాంగణం సరికొత్త శోభను సంతరించుకుంది. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి ప్రాంగణాన్ని అలంకరించారు.





ముందస్తుగా భోగి మంటలు వేసి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.

విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చెరుకుగడలతో తోరణాలు కట్టి, పొంగళ్లు పొంగించారు. సంక్రాంతి విశిష్టతను తెలిపేలా కార్యక్రమాలు నిర్వహించారు. రంగవల్లులు ఆకర్షించాయి. గాలి పటాలు, బెలూన్లు ఎగురవేశారు. సంబరాల్లో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# వివేకానంద ఆశయాలను యువత కొనసాగించాలి: ఎమ్మెల్యే

**మోత్కూరు: జనవరి 12 (వార్త వేదిక సూర్య )**
దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని నేటి యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. సోమవారం నాడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మోత్కూరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, వివేకానందుడి ముందుగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ, లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి అని వివేకానందుడు ఆశయం గమ్యం చేరేంతవరకు ఆయన నినాదం ప్రతి



యువతలో నూతన ఉత్సాహాన్ని, దేశభక్తిని నింపాలన్నారు. నేటి యువత చదువుతో పాటు సామాజిక మార్పు కోసం నడుం బిగించాలని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు . రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ, యువత కేవలం వ్యక్తిగత ఎదుగుదలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలన్నారు. ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడంలో తన 75 ఏళ్ల జీవితంలో ఎన్నో సత్పలితాలు ఇచ్చాయని, పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామ చంద్రు గౌడ్, ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్య క్షులు బోళ్ల హనుమంత్, మాజీ అధ్యక్షులు తొర్ర ఉప్పలయ్య, సంస్థ ప్రతినిధులు అక్కెనపల్లి సుజాత. , ఇండ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్


**ఆత్మకూరు (ఎం) జనవరి 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పల్లెర్ల గ్రామ కేంద్రంలో దగ్గర ఏబీవీపీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని వివేకనంద ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని భారత దేశ ఖ్యాతిని అమెరికా,ఇంగ్లాండ్ వంటి దేశాలకు ప్రసంగాల ద్వారా పరిచయం చేసిన ఘనత వారికే దక్కుతుందని,యువత వారిని స్ఫూర్తితో ముందుకెళ్లాలని అన్నారు అనంతరం సంక్రాతి పండగ సందర్బంగా భోగి రోజున యువతకు వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంద పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు కృష్ణ,మణికాంత్ నాయకులు మల్లారెడ్డి, వెంకటేశం, మల్లయ్య, ఎల్లయ్య, యాదయ్య, వెంకన్న, రాజు ,నరేష్ ,మల్లేష్ ,గోపినాథ్, హరీష్, ఉపేందర్, శివారెడ్డి, మచ్చగిరి ,కిరణ్, మధు, శివమణి తదితరులు పాల్గొన్నారు.

# పతంగులకు వాడే చైనా మంజాలను అడ్డుకట్ట వేయాలి

**మోత్కూరు: జనవరి 12. (వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి పండుగ పేరు చెప్పగానే పల్లెల లోనూ, పట్టణాలల్లోనూ విద్యార్థులలో ఉత్సాహం ఉరకలే స్తుంది. గాలిపటాలు ఎగరవేయడం పిల్లలకు అమితమైన ఆనందాన్ని ఇస్తే, పెద్దలకు అది మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తుంది. అయితే, ఈ ఆనందాన్ని ఆసరాగా చేసుకుని మార్కెట్ లోకి వస్తున్న చైనా మాంజా దారం పండగ ఉల్లాసాన్ని విషాదంగా మారుస్తోంది. కేవలం వినోదం కోసం వాడే ఈ దారం వెనుక ఉన్న ప్రాణాపాయాన్ని సమాజాన్ని గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. గాజు పొడి, ప్రమాదకర రసాయనాలతో తయారయ్యే ఈ నైలాన్ మాంజా అత్యంత పదునుగా ఉండి, ప్రాణాలు తీసేస్తుంది. రోడ్లపై ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి మెడలకు, చేతులకు ఈ దారం తగిలి తీవ్రమైన గాయాలవ్వడమే కాకుండా, ప్రాణాలు కోల్పోయిన ఘటనలు మనం ఎన్నో చూశాం.. చూస్తున్నాం. కేవలం మనుషులకే కాకుండా, ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షుల రెక్కలు, మెడలు తెగి అవి గాలిలోనే ప్రాణాలు వదలడం పెద్ద ముప్పుగా పరిణమించింది. చట్టపరంగా చూస్తే, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986లోని సెక్షన్ 5 ప్రకారం చైనా మాంజా అమ్మకం, నిల్వ చేయడం, వాడటం పూర్తిగా నిషేధం. అయినప్పటికీ, లాభార్జనే ధ్యేయంగా కొంతమంది వ్యాపారులు అక్రమంగా వీటిని విక్రయిస్తున్నారు. ఇది కేవలం చట్టాన్ని ఉల్లంఘించడమే కాదు, సామాజిక భద్రతపై జరుగుతున్న దాడిగా పరిగణించవచ్చు. ఇలాంటి అక్రమ విక్రయదారులపై అధికార యంత్రాంగం కఠినంగా చర్యలు చేపట్టాలి. పండగ రాకముందే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు అతిక్రమించే వారిపై క్రిమినల్ కేసులు, భారీ జరిమానాలు, అమలు చేయాలి. అప్పుడే ఈ ప్రమాదకర ధోరణికి అడ్డుకట్ట పడుతుంది. ఇది ఇలా ఉండగా ఈ బాధ్యత కేవలం అధికారులది మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి ఒక్కరిది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఏలాంటి దారం వాడుతున్నారో గమనించాలి. వారు ప్రమాదకరమైన చైనా మాంజా జోలికి వెళ్లకుండా చూడాలి. పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థలు ఈ విషయంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు



నిర్వహించాలి. వ్యాపారులు కూడా కేవలం లాభాల కోసం ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడకూడదు. వినియోగదారులు కూడా తక్కువ ధరలో వస్తుందని లేదా పదునుగా ఉంటుందని ఆశపడకుండా, నిషేధిత దారాలను స్వచ్ఛందంగా తిరస్కరించాలి...పండగ అంటే ఆనందాన్ని పంచాలి కానీ, విషాదాన్ని మిగల్చకూడదు. మన పెద్దల నుంచి వస్తున్న సాంప్రదాయ కాటన్ (పత్తి) దారాలు సురక్షితమైనవి, వాటినే ప్రోత్సహిస్తూ మన సంస్కృతిని కాపాడుకునేల చేసుకుందాం సమిష్టిగా కలిసి చైనా మాంజాను బహిష్కరిద్దాం, సురక్షితమైన సంక్రాంతిని జరుపుకునేల అధికారులు పకడ్బందీగా ఈ నిషేధిత మాంజా దారం అమ్ముతున్న.వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌కు ఆర్.ఎం.పి డాక్టర్లు ఆత్మీయ సన్మానం. .

**మోత్కూరు ; జనవరి 12 (వార్తా వేదిక సూర్య ):** రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి 75వ జన్మదినన్ సందర్భంగా మోత్కూరు మండలానికి ఆర్.ఎం.పి డాక్టర్లు సోమవారం నాడు ఆయన నివాసంలో ఆయనకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోక బి.ఆర్. ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ కోక బిక్షం ఆర్.ఎం.పి డాక్టర్లు మధు, ప్రవీణ్, సోమన్న, రమేష్, మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టీమ్ క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా డ్రెస్సులు పంపిణీ


**మోత్కూరు: జనవరి 12 ( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీకి చెందిన క్రికెట్ టీం సభ్యులకు సోమవారం నాడు యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్ ఉచితంగా దుస్తులను అందించే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే



మందుల సామేల్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత, విద్య, వైద్య ,ఉపాధి రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ నాయకులు పల్లె బిక్షం, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కూరెళ్ళ శ్రీరాములు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంట నర్సింహ్మా , మెంట యాదగిరి ఆలకుంట్ల రాజు, సిఐటియు జిల్లా నాయకులు కూ?రేళ్ళ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలు

**రామన్నపేట, జనవరి 12 ( వార్తా వేదిక సూర్య):**
ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ లోక్ సభ సభ్యురాలు ప్రియాంక గాంధీ గారి జన్మదినం సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్



అధ్యక్షుడు మొహమ్మద్ జమీరుద్దీన్, సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ నాసర్, జెల్ల వెంకటేష్, మొహమ్మద్ అక్రం, మన్సూర్ అలీ, బషీర్ బెగ్, పున్న అమరేందర్, గురుకు శివ, ఎండీ జానీ, ఇనాయతుల్ల బేగ్, ఎండీ నిజాముద్దీన్, గంగపురం శంకర్, ఎండీ అజార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు



## నవ తెలంగాణ దినత్రిక క్యాలెండర్"ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**మోత్కూరు; (అడ్డగూడూరు):** అక్షరమే ఆయుధంగా ప్రతినిత్యం ప్రజా సమస్యలపై నిరంతరం వెలుగులోకి తీసుక వస్తున్న నవతెలంగాణ దినపత్రిక తీరు అభినందనీయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం నాడు అడ్డ గూడూరు మండలం ధర్మారం గ్రామంలో నవతెలంగాణ దినపత్రిక రూపొందించిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు, అడ్డగూడూరు నవతెలంగాణ విలేకరులు కూరెళ్ల విష్ణు, కనకయ్య కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకరి జనార్ధన్, సమరం రెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య , వల్లంపట్ల రవీందర్ , లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ యం మండల కేంద్రంలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్




నందు మరియు ఎమ్మార్వో ఆఫీసు నందు తహశిల్దర్ లావణ్య మాట్లాడుతూ బాల్యవివాహాల పై మరియు రోడ్ భద్రత గురించి అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం, ఎండి మౌలానా ,విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి పద్మాక్షి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాలు

### భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డికి ఆహ్వానం

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య:**
భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ మల్లికార్జున స్వామి వారి మరియు పద్మాక్షి అమ్మవారుల కళ్యాణ మహోత్స వమునకు మల్లన్న కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో



నాంచారిపేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్, నాంచారి పేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంది వెంకట్ రాంరెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ దయాకర్ రెడ్డి , పాల సెంటర్ మాజీ చైర్మన్ పీసరీ మల్లారెడ్డి, ఎలిమినేటి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి

**రామన్నపేట,వార్త వేధిక సూర్య:** భారతీయ జనతా పార్టీ మునిపంపుల గ్రామ శాఖ అధ్యక్షుడు తెల్కలపల్లి గిరి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గారి 163వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు యాదాసు లక్ష్మణ్ కుమార్( రెండవ వార్డ్ నెంబర్)



మాట్లాడుతూ, ఆయన ఆశయ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని, యువత దేశానికి వెన్నుముకని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రధానమంత్రి యువ వికాస్ లాంటివి దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డోగిపర్తి భాస్కర్,ఏలూరు రవి,చోల్లేటి చంద్రశేఖరా చారి,బూడిద కిరణ్, సురేపల్లి వీరేందర్, పున్న శ్రీకాంత్ బుడద చింటూ, బేతు ధర్మేందర్ గాదేశ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు

**విలేకరులు కావలెను:**
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
**యాదాద్రి భువనగిరి:** యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.
**నల్లగొండ :** చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.
**అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును**
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183




## డి వై ఎఫ్ ఐ ఆద్వర్యంలో ఘణంగ బాలోత్సవ్ క్రీడోత్సవాలు

### యండి. సలీం డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య భువనగిరి పట్టణ కమిటి ఆద్వర్యంలో సంక్రాంతి సందర్భంగ 14 సంవత్సరాల పిల్లలకు క్రికేట్ టోర్నమెంట్ సాధన స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమంను డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు యండి. సలీం హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు విధ్యార్థుల తల్లితండ్రులు, పారశాల యాజామాన్యాలు పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని, క్రీడలు ఆడడం వలన మానసికంగ ధృడంగ ఉంటారని, ఎకాగ్రత పెరుగుతుందని అన్నారు. చదువుతుతో పాటు క్రీడలలో రాణించాలని. ఆటలు ఆడడం వలన విధ్యార్థులలో స్నేహభావం పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు ఎర్పాడుతాయని అన్నారు. ప్రతి పారషాలలో కచ్చితంగ స్పోర్ట్స్ టైంని పాటించాలని అన్నారు. ప్రభుత్వం నైపుణ్యం కలిగిన క్రీడాకారులను విద్యార్థి దశలోని గుర్తించి శిక్షణ ఇవ్వడం వలన భవిష్యత్తులో గొప్ప క్రీడాకారులుగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు ముత్యాలు, లావుడియా రాజు, క్రీడాకారులు షోయబ్, రవి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.




## పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

**మోత్కూరు : జనవరి 12 (వార్త వేదిక సూర్య):** పేదింటి ఆడపడుచులకు ళ్యాణ లక్ష్మి పథకం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పేర్కొన్నారు. సోమవారం నాడు మండలంలోని పాటిమట్ల రైతు వేదిక కార్యాలయంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని సంక్షేమ పథకాలను ప్రజలు చేసుకోవాలని కోరారు. ఈ కళ్యాణ లక్ష్మి చెక్కుల ద్వారా అందుకున్న డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, స్థానిక సర్పంచ్ బండ రామ,విజయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు బీసు వెంకటయ్య గౌడ్, అంతటి భగవంత్ , పైళ్ల నర్సిరెడ్డి , జిట్ట సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంలో యువత ముందుండాలి..

**మోత్కూరు : జనవరి 12 ( వార్త వేదిక సూర్య):**
రక్తదానం చేయడంలో యువత ముందుండి వివిధ కారణాలతో రక్తం కొరతపై ఇబ్బందులు పడుతున్న ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతగా నిలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్




నిరుపేద ప్రజలకు తోడ్పాటు అందించిన వారైతారని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం నాడు మోత్కూరు లోని స్థానిక శ్రీ లక్ష్మీ నర్సింహ్మా ఆసుపత్రిలో స్వామి వివేకానంద, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన రెడ్ క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో వివిధ సమస్యలతో చిన్న వయసులోనే గుండెపోటుకు గురవుతున్నారని, వాటిని నివారించాలంటే ఆరోగ్యంగా పర్సన్ నూనె ముంతల విమల, వెంకటేశ్వర్లు గౌడ్ , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి డీసీసీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహ్మద్ సమీర్, మున్సిపల్ మాజీ చైర్మన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య పిఏసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమ్మయ్య సుంకిశాల అనిల్, బందెల రవి, కోమటి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తిరెడ్డిగూడెంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘన ప్రారంభం

**మోటకొండూర్/వార్త వేధిక సూర్య:**
మూటకొండూర్,ఆత్మకూరు (యం) మండలాల ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఈ రెండు మండలాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను స్థానిక మండల ప్రజా ప్రతినిధులు మరియు అఖిలపక్ష నాయకులు కలిసి ప్రారంభించారు.



ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ బుడిగె బాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, చాడ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్, చాడ శశిధర్ రెడ్డి, జొర్క ఎల్లేష్, కొమ్మగాని ప్రభాకర్, ఆడెపు శ్రీనివాస్, వార్డు సభ్యులు రాజబొయిన రంజిత్, దేవరాజు మల్లమ్మ పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఆర్గనైజర్లు బొడిగె మధు, పన్నీరు భరత్, గుర్రాల బన్నీ, గుర్రాల కిట్టుతో పాటు గ్రామ యువత, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వక్తలు మాట్లాడుతూ, గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగకరమని, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతుందని, యువత మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు.






## రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహ్మా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామేల్. .

**మోత్కూరు : జనవరి 12; వార్తా వేదిక సూర్య):** రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి 75వ జన్మదినం సందర్భంగా సోమవారం నాడు తన నివాసంలో ఏర్పాటుచేసిన అభినందసభకు స్థానిక ఎమ్మెల్యే సామేల్ హాజరై లక్ష్మీనర్సింహ్మా రెడ్డి కి శాలువాను కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని సామేల్ ఆకాంక్షించారు.

## మున్సిపల్ తుది ఓటరు జాబితా విడుదల

**మోత్కూరు: జనవరి 12 ( వార్తా వేదిక సూర్య )**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అనుసరిస్తూ మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ఓటర్లతో కూడిన ఫోటో జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ కే సతీష్ కుమార్




తెలిపారు.12 వార్డులకు సంబంధించిన వార్డుల వారిగా జాబితాను ప్రచురించినట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలోని 12 వార్డులో గాను 14,383 ఓటర్లు ఉన్నారని 7106 పురుషులు కాగా 7277 మహిళలు ఉన్నారని తెలిపారు.

## నర్సమ్మ మృతి పట్ల సంతాపం

**మోత్కూరు: జనవరి 12 (వార్త వేదిక సూర్య ):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో భాజపా సానుభూతిరాలు వల్లపు నర్సమ్మ సోమవారంనాడు ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల భాజపా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్



యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట భాజపా మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నాయకులు వల్లపు మల్లేష్ యాదవ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద సేవలు చిరస్మరణీయం

**మోత్కూరు: జనవరి 12 ( వార్త వేదిక సూర్య ):** యువతకు దిక్సూచి, కుల మత వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పోరాట యోధుడు స్వామి వివేకానంద అని భాజపా మండల అధ్యక్షులు గూదే మధుసూదన్




అన్నారు. సోమవారం నాడు మండలంలోని దత్తప్పగూడెంలో స్వామి వివేకానంద జయంతిని బాజపా మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నాయకులు వల్లపు మల్లేష్ యాదవ్ ముక్కాముల గణేష్, కందిగట్ల అజయ్,గుణగంటి వెంకన్న,, శివ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





## మహేశ్వరం గ్రామపంచాయతీలో స్వామి వివేకానంద జయంతి

**మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

మహేశ్వరం వార్త వేదిక సూర్య

మహేశ్వరం గ్రామం పంచాయతీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిసిన సర్పంచ్ మునగపాటి నవీన్, మాట్లాడుతూ ఏటా జనవరి 12వ తేదీన జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొంటారని, మహేశ్వరం గ్రామ యువత స్వామి వివేకానంద సూక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగలన్న సర్పంచ్ మునగపాటి నవీన్.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, సెక్రెటరీ సుజాత, ఉప సర్పంచ్ జొరల రమేష్, వార్డు సభ్యులు టీంగిరికారి బేబీ మక్కజి, పోల్కం సునీత మహేందర్, అవులకాడి కిష్టమ్మ,స్వర్ణగంటి సంజీవ,ఎస్ కె ఆజం, కాడమోని స్వాతి ప్రభాకర్, వత్తుల షాలిని సన్నీ , గదగూటి శ్రీశైలం, కాకి పరమేష్,ఆకుల వీరబాబు, సున్నం స్వప్న కృష్ణ, అవులకాడి శ్రీశైలం, జాటవత్ హన్మంతు,గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## సుస్థిర భవిష్యత్తు కోసం యువత నడుం బిగించాలి

**- ఆరుట్ల సురేష్ కుమార్**

ఎల్ బి నగర్, జనవరి 12(వార్త వేదిక సూర్య): సుస్థిర భవిష్యత్తు కోసం బాధ్యతతీసుకుని దృఢచిత్తంతో దేశాన్ని నిర్మించడానికి యువత పునరంకితమవ్వాలని చైతన్య భారతి ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సురేష్



కుమార్ అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా నేషనల్ యూత్ డే ను చైతన్య భారతి ఫౌండేషన్, వివేకానంద యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సరూర్ నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్ లోని స్వామి వివేకానంద విగ్రంహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, ఖ్యాతి, విశిష్టతను అంతర్జాతీయ వేదికపై ప్రపంచానికి చాటిన ఆధ్యాత్మికవేత్త, తత్వవేత్త , తన ప్రసంగాలు, బోధనలతో యువతకు ప్రేరణగా నిలిచిన స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానందుడన్నారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత గోసేవ ప్రముఖ్ ఎస్ వి నివాస్ జీ, జీ ఆరోగ్య విద్యా బోదన్ శ్రీరామ్ సుధాకర్, అనూప్ రాజా, మల్లారెడ్డి, శివకుమార్ వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు గందె రాజ్ కుమార్, వ్యవస్థాపాక అధ్యక్షులు వందనపు క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను సత్కరించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండలం పరిధిలోని నాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండారి లింగం ముదిరాజ్, గెలుపొందిన సందర్భంగా ఉప సర్పంచ్ మంచే చంద్రకళ పాండు యాదవ్, వార్డు సభ్యులను అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లింగం,ని అలాగే వార్డు సభ్యులను గెలిపించినందుకు నాగారం గ్రామ ప్రజలకు



అభినందనలు తెలిపారు, నాగారం గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు, అలాగే రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసిల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..గ్రామ పంచాయతీల అభివృద్ధికై జడ్పీ నిధులు అవసరమని జెడ్పిటిసిలను గెలిపించుకోవడం ద్వారా జిల్లా పరిషత్ నుండి అధిక నిధులు తెచ్చుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడపవచ్చు అన్నారు.. అలాగే ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరు కై కమిషన్లు ఇవ్వాలని వేధిస్తున్న అధికారులపై మండిపడ్డారు, ఈ విషయమై కలెక్టర్,తో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ ఛాలెంజ్ గేమ్ ప్రారంభించిన కేఎల్ఆర్

**యువత గ్రామీణ క్రీడస్ఫూర్తితో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలి కె.ఎల్.ఆర్**

**క్రీడారంగంలో యువతను ప్రోత్సహించాలి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం వార్త వేదిక సూర్య: మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలు ఉండాలి,వివేకనందుడి చరిత్ర కోసం ఏ ఐ వాడండి: లక్ష్మారెడ్డి,విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లినప్పుడే ఏదైనా సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు.

ఇవాళ వివేకనందుడి జయంతి సందర్భంగా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకనంద కబడ్డీ ఛాలెంజ్ కప్ ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి.విద్యార్థులకు క్రీడా స్ఫూర్తితోపాటు ఆధునిక టెక్నాలజీపై అవగాహన ఉండాలని కోరారు. ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకనంద





చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు.

ఏ ఐ ద్వారా వాట్సాప్ ఫీచర్ లో టెక్స్ట్, వాయిస్ మెసేజ్ ఇచ్చిన వెంటనే పూర్తి సమాచారం ఇస్తుందని కిచ్చెన్న సూచించారు.

స్కూల్, విద్యార్థులకు అవసరమైన వాటిని ప్రభుత్వం లేదా తన కె ఎల్ ఆర్ , ట్రస్ట్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు.

పేదలు సైతం గొప్పవారిగా మారాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. అంతకుముందు మన్సాన్ పల్లి చౌరస్తాలో వివేకనందుడి విగ్రహానికి పూల మాలలు వేసి జయంతిలో పాల్గొన్నారు, విష్ణువర్ధన్, సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు.

## తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానం, భవిష్యత్ దిశ ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా సమగ్ర నివేదిక రూపకల్పన ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి

మహేశ్వరం వార్త వేదిక సూర్య: తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందిని. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు, బండారు శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్, కమిటి సభ్యులు విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు.

సోమవారం తెలంగాణ వివిద ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో మరయి ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతులపై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు




భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్' ను రూపొందించడం జరుగుతుందని

తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవితక్క గారు ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని వారు అన్నారు.

ఈ కార్యక్రమం లో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

ఎల్ బి నగర్, జనవరి 12(వార్త వేదిక సూర్య): స్వామి వివేకానంద గారి 163వ జయంతి సందర్భంగా భారస పార్టీ యువ నాయకులు చీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో చంపాపేట (ప్రస్తుత కర్మన్ ఘాట్) డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ గ్రామం నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దేశ యువత వివేకానంద గారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంతశాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద గారు అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం వారికి బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అతను జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా 1984 లో ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి వెంకటేష్, సిద్దాల దశరథ్, రాజిరెడ్డి, మల్లేశ్ గౌడ్, సదానంద్ రెడ్డి, యాదిరెడ్డి, కనకేశ్, రమాదేవి, ఉమ మహేశ్వర్, కొత్తపేట ప్రభాకర్, శేఖర్ రెడ్డి, శివ, విద్యాసాగర్,



బాబ్బూరి రవి, చీర సాయినాథ్, తిరుమలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## యంత్రికరణ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే సామేల్**

మోత్కూరు: జనవరి 12 ( వార్త వేదిక సూర్య): యాంత్రికరణ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కోరారు. సోమవారం నాడు మండలంలోని పాటిమట్ల గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ పనులకు ఉపయోగపడే యాంత్రికరణ పనిముట్ల కార్యక్రమాన్ని రిబ్బన్ తో కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు ప్రతినిత్యం ఉపయోగపడే ఈ యాంత్రికరణ పనిముట్లను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ క్రింద అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల,వెంకటేశ్వర్లు గౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, జిల్లా ఏడిఏ నీలిమ ,తహశీల్దార్ పి.జ్యోతి, ఏ. ఓ. కీర్తి , ఏఈఓలు అశోక్, గోపీనాథ్ స్థానిక సర్పంచ్ బండ రమ విజయ్ రెడ్డి, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, వివిధ గ్రామాల సర్పంచులు గుండు యాదగిరి, పైళ్ళ నర్సిరెడ్డి,చేడే అంబేద్కర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి

మోత్కూరు, జనవరి 12 ( వార్తా వేదిక సూర్య): యువత క్రీడలలో రాణించాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మోత్కూరు ఎస్ .హెచ్.ఓ. శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ నెల 10,11 తేదీలలో శ్రీ సత్యదేవా ఈవెంట్స్. ఆధ్వర్యంలో స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో ఆట పోటీలను నిర్వహించారు.

సోమవారం నాడు బహుమతి ప్రధానోత్సవానికి కార్యక్రమానికి వారు పాల్గొని మాట్లాడుతూ గెలుపు, ఓటములు సహజమని నైపుణ్యం సృజనాత్మకత ను వెలికితీసేందుకే ఈ క్రీడలు దోహద పడతాయని పేర్కొన్నారు. క్రీడలో గెలుపొందిన వివిధ ప్రాంతాల చెందిన విజేతలకు నగదు బహుమతులతో పాటు షీల్డ్ లు అతిథులు ,నిర్వాహకులు అందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కే సతీష్, జిల్లా ప్రెస్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు ఎలిమినేటి జాహంగీర్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,, లక్ష్మణ్, సోమేశ్వర్, శ్రీనివాస్ నిర్వాహకులు వాసం వాసు, చేతరాశి వెంకన్న, కూరెళ్ళ ఇంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.











# రాజేంద్రనగర్ విలీన కుట్రను వెంటనే నిలిపివేయాలి: ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలకు బీజేపీ పోరుబాట: ఆరంగర్ చౌరస్తాలో భారీ ధర్నా

**మైలర్ దేవ్ పల్లి జనవరి 12 ( వార్త వేదిక సూర్య )** రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి, ప్రజలపై భారాలు మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై భారతీయ జనతా పార్టీ సమరశంఖం పూరించింది.

రంగా రెడ్డి జిల్లా అస్తిత్వం కోసం బీజేపీ చేపట్టిన 'పోరు బాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆరంగర్ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రభుత్వ తీరును తీవ్రంగా మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి నిర్ణయాలు తీసుకుంటోందని మండిపడ్డారు. ముఖ్యంగా రాజేంద్రనగర్ పరిధిలో తీసుకుంటున్న చర్యలు నియోజకవర్గ అభివృద్ధికి గొడ్డలి పెట్టు వంటివని, వెంటనే ఈ దుర్మార్గపు నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జీహెచ్ఎంసీలో నిబంధనలకు విరుద్ధంగా వార్డులను 150 నుంచి 300కు పెంచుతూ నోటిఫికేషన్ ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లను సైబరాబాద్ నుంచి విడదీసి హైదరాబాద్ కమిషనరేట్‌లో కలపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. అత్యధికంగా టాక్సులు కడుతున్న రాజేంద్రనగర్ ప్రజల సొమ్మును మళ్లించి, ఇతర ప్రాంతాల్లో ఖర్చు చేయడానికే ఈ విలీన ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వైఖరిని శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. "20 ఏళ్లుగా ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, వారి సమస్యలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే నిద్రపోతున్నారు. శాసనసభ సమావేశాల్లో నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడకుండా విదేశాలకు వెళ్లడం సిగ్గుచేటు. పార్టీలు మారడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై లేదు" అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నిద్రలేచి ముఖ్యమంత్రితో మాట్లాడాలని, లేదంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ ధర్నాలో జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలీన ప్రక్రియను ఆపకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు

# స్వామి వివేకానంద: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి జనవరి 12 ( వార్త వేదిక సూర్య):** భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ అన్నారు. పద్మశాలి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వామి వివేకానందుడి జీవిత చరిత్ర నేటి యువతకు మార్గదర్శకమని,







ఆయన బోధనలు విద్యార్థుల భవిష్యత్తును సుస్థిరంగా తీర్చిదిద్దుతాయని అన్నారు. దేశభక్తి, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ వంటి విలువలను యువతలో నాటిన మహనీయుడు వివేకానందుడని ప్రశంసించారు. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.

పద్మశాలి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల విద్యార్థుల కోసం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ పరీక్షలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతున్నాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం అభినందనీయమని సేవా సమితి సభ్యులను ప్రశంసించారు. ఈ టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ప్రథమ బహుమతిగా బిర్దార్ ప్రతీక్ష (స్ప్రింగ్ డేల్స్ పాఠశాల, కాటేదాన్)కు రూ.10,000 నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతిగా ఆర్యన్ కుమార్ ఝా (ఆదర్శ పాఠశాల, రాజేంద్రనగర్)కు రూ.5,000 నగదు బహుమతి అందజేశారు. తృతీయ బహుమతిగా కృష్ణ సంక్ష (రవి బ్రిలియంట్ స్కూల్, కాటేదాన్)కు రూ.3,000 నగదు బహుమతి అందజేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, లక్ష్య సాధనకు కృషి, క్రమశిక్షణ ఎంతో అవసరమని అన్నారు. స్వామి వివేకానందుడి జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే విజయం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, సభ్యులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయని నిర్వాహకులు తెలిపారు.

# స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి.. ఆయన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకం

**- మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త**

**మైలర్ దేవ్ పల్లి జనవరి 12 ( వార్త వేదిక సూర్య ):** రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ మేధా స్కూల్ ఆవరణలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను స్థానిక మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ... సోమ శ్రీనివాస్ గుప్త, స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో మార్గదర్శకమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. "ఈ సందర్భంగా, శ్రీ వాసవి ఆర్యవైశ్య పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం వైస్‌చైర్మన్ శ్రీ చేదం వెంకటరమణ గుప్తా స్వామి వివేకానందను చర్చిస్తూ, 19వ శతాబ్దంలో భారత యువతకు ఆత్మవిశ్వాసం, విజ్ఞానప్రాప్తి, సామాజిక సేవా భావన, మరియు ఆధ్యాత్మిక బలాన్ని అందించిన మహానేత అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి యువతకు మార్గదర్శకమని, సమాజ సేవలో ప్రతి వ్యక్తి తన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నెరవేర్చాలని ప్రేరణ ఇస్తాయని చెప్పారు."ఈ కార్యక్రమంలో బుసం కాళిదాస్, పల్లపు జగన్, సురేష్, సోమ సందీప్, వలకొండా విజయ్ కుమార్ గుప్త, శ్రీరామ్, జంగీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన కార్పొరేటర్

**- డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్ జనవరి 12(వార్త వేదిక సూర్య):** సీతాఫలమండి డివిజన్ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు తన సొంత ఖర్చుతో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళ కార్మికులకు చీరలు,పురుష కార్మికులకు స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన హైదరాబాద్ రోడ్లు శుభ్రంగా ఉండటానికి కారణం పారిశుధ్య కార్మికులు అని వీరు చేసే సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు అలాంటివారికి ఏం చేసిన తక్కువే అని అన్నారు ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ ఎఈ వినయ్,మెడికల్ ఆఫీసర్ శివ ప్రసాద్, ఎస్ ఎఫ్ ఏ లు,జవాన్లు,కార్మికులు పాల్గొన్నారు.



# ప్రకాష్ గౌడ్ నేతృత్వంలో ఘనంగా 'ముఖ్యమంత్రి కప్ - 2025' ప్రారంభం

**మైలర్ దేవ్ పల్లి జనవరి 12 ( వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో క్రీడా ఉత్సాహక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ మరియు రంగా రెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ముఖ్యమంత్రి కప్ - 2025" లో భాగంగా శంషాబాద్ ఓల్డ్ పోలీస్ స్టేషన్ వద్ద నుంచి భారీ దీపక ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు' అనే నినాదంతో జనవరి 8 నుంచి 17 వరకు జరిగే ఈ ర్యాలీలో క్రీడాకారులు, స్థానిక నాయకులు, మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, "యువత క్రీడల్లో ప్రతిభ చూపి రాష్ట్రానికి, దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తీసుకురావాలి" అని అన్నారు. క్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు, గ్రీన్ ఎర్త్ సమగ్ర సౌకర్యం ప్రతినిధులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.




# ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం

**కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్ జనవరి 12(వార్త వేదిక సూర్య):** ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని సీతాఫల్మండి కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల అన్నారు. సోమవారం మెడిబావి ప్రాంతాలలో అధికారులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా డ్రైనేజ్ పవర్ బోర్డ్ సమస్య అను దృష్టికి తీసుకొచ్చారు ఈ సందర్భంగా అమ్మ మాట్లాడుతూ అధికారంతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా మీకు ఏ సమస్య ఉందని నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ వేణు జలమండలి మేనేజర్ కుషల్ బి ఆర్ ఎస్ నాయకులు సుజాత, సంగీత్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ మల్లికార్జున స్వామి పద్మాక్షి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఆహ్వానం

**డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**

**నాంచారి పేట (తుంబాయి) మల్లన్న కమిటీ**

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :** మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామం మధిరె (తుంబాయి) మల్లన్న కమిటీ ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి మరియు పద్మాక్షి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవానికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నాంచారి పేట గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది వెంకట్ రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పైళ్ల దయాకర్ రెడ్డి,మాజీ పాల సెంటర్ చైర్మన్ పీసరి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మల్లికార్జున స్వామి భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్‌కి ఆహ్వానం

**ఈనెల 12 ,13,14 తేదీల్లో కార్యక్రమం**

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట మదిరే గ్రామమైన తుంబాయి గ్రామంలో ఈనెల 12 ,13,14 తేదీల్లో జరగబోవు శ్రీ మల్లికార్జున స్వామి భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి రావాలని ప్రభుత్వ



విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు,గ్రామ ప్రజలు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ,మాజీ సర్పంచ్ పైల్ల వినోద సుధాకర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్ పైల్ల సుదర్శన్ రెడ్డి, వార్డ్ మెంబర్ పైళ్ల మహేష్ రెడ్డి,తుంబాయి మల్లన్న కమిటీ సభ్యులు పీసరి ప్రకాష్ రెడ్డి, రఘుపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ,హేమంత్ రెడ్డి, పైల్ల లింగారెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే

**వలిగొండ: జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారం క్రీడలను సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు



ప్రభావితం కాకుండా క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెముడాల అనిత నర్సింగ్, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, వెల్వర్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కూచిమల్ల సుధాకర్, గౌరవ సలహాదారులు బొడ్డు వెంకటరమణారెడ్డి, ఉక్కుర్తి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిళ్ల యాదగిరి, మల్లం నరేష్, దాసబోయిన వెంకట్, ప్రధాన కార్యదర్శులు బుంగమట్ల కృష్ణ, కూచిమల్ల నాగేష్, బోదాసు రాజు, కార్యదర్శులు బద్దుల ప్రశాంత్, ఎడవల్లి అనిల్, మల్లం మహేష్, కోశాధికారి మల్లం సాయి, క్రీడల కార్యదర్శి ఎడవల్లి వెంకటేష్, గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్ జనవరి 12(వార్త వేదిక సూర్య):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మేడిబావి లోని రెయిన్ బో బాలికల వసతి గృహంలో జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పాల్గొన్నారు..అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, స్వామి వివేకానంద బోధనలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో బాలికల వసతి గృహ ఇన్చార్జి అనిత ,జయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్

**నల్గొండ జిల్లాలో 6 నియోజకవర్గాలలో 6 పాఠశాలలను నిర్మించేందుకు భూములను గుర్తించామని తెలిపిన జిల్లా కలెక్టర్**

**నల్లగొండ , జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో భాగంగా నల్గొండ జిల్లాలో 6 నియోజకవర్గాలలో 6 పాఠశాలలను నిర్మించేందుకు భూములను గుర్తించామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావులతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ ,మునుగోడు నియోజకవర్గాల పాఠశాల పనులు ప్రారంభమయ్యాయని,తక్కిన4 పాఠశాలల టెండర్లు పూర్తయ్యాయని, భూమికి సంబంధించి సిసిఎల్ఏకు నివేదించడం జరిగిందని తెలుపగా, డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. సిసిఎల్ఏతో మాట్లాడి భూమి సమస్యను పరిష్కరించాలని ,తక్కిన పాఠశాలల నిర్మాణానికి అవసరమైన భూములను అప్పగించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. వచ్చే సంవత్సరం నాటికి అన్ని పాఠశాలలు ప్రారంభం కావాలని, నెలకు ఒకసారి కలెక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని ,15 రోజులకు ఒకసారి పూర్తయిన నిర్మాణాల ఆధారంగా బిల్లులను చెల్లించడం జరుగుతుందని ,కలెక్టర్లు క్యాలెండర్ ఏర్పాటు చేసుకొని క్యాలెండర్ ప్రకారం పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల వల్ల ఇంకా ప్రారంభం కాని వాటిని తక్షణమే పరిష్కరించి భూములు కేటాయించాలని, టెండర్లు పూర్తయి పని కాని చోట వెంటనే పూర్తిచేసి భూమి పూజ చేయాలని చెప్పారు. పాఠశాలల నిర్మాణం నాణ్యతగా ఉండేలా థర్డ్ పార్టీ కంట్రోల్ ఏజెన్సీ ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకుగాను డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు.రాష్ట్ర స్థాయిలో భూ సమస్యలకు సంబంధించి సీసీఎల్ఏతో మాట్లాడి పరిష్కరించాలని, పనుల పురోగతిపై ప్రతిరోజు సమాచారం ఇవ్వాలని, నిధులకు సంబంధించి ఎక్కడ జాప్యం జరగకుండా చూసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, గతం నుండి గురుకుల వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉందనిజ్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు, భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండేందుకు ఈ పాఠశాల ఉపయోగపడతాయని, పాఠశాలల నిర్మాణంతో పాటుజ్ మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యమని, జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను మిషన్ మోడ్‌లో తీసుకుని పనిచేయాలని కోరారు. రెవెన్యూ అదనపుకలెక్టర్ జే. శ్రీనివాస్ జిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు

**నల్లగొండ, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంతి వర్యులు రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్.సి., వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్, డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, ప్రారంభించడం జరిగింది నల్లగొండ జిల్లా లో నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, నల్లగొండ పట్టణంలో నడిబొడ్డున ఉన్నటువంటి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ లో వినోదము కాలక్షేపము ఆటలు, వైద్య సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి మాట్లాడుతూ.. డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి






సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రెరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడునని, వయో వృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ అరుణ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారిచే నిర్వహణ చేయబడుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, సిడిపిఓ, నిర్మల, చంద్రకళ, ఆశ్రమంజు, కతీజా, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి నవీన్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

**నల్లగొండ, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లాలో 7 మున్సిపాలిటీలలోని 162 మున్సిపల్ వార్డులలో తుది ఓటరుజాబితాను ప్రచురించడమే కాకుండా, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వీటిపై అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం 16 న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు.మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ఆర్ ఓ,ఏ ఆర్ ఓ,నోడల్, ఎఫ్ఎస్టి, ఎస్ ఎస్ టి బృందాలను గుర్తించడం సమకూర్చుకొనిఎన్నికలను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో సౌక





అధికారి బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి మున్సిపల్ ఎన్నికలకు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఈనెల 12 న వార్డుల వారిగా తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, 13 న జరిగిందని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిజర్వేషన్లు వచ్చిన వెంటనే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మెటీరియల్ కు ఇదివరకే చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు, వార్డు లొకేషన్ ఖరారు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఎన్ని కల సామాగ్రి, సిబ్బంది, శిక్షణ అన్ని రకాలుగా ర్యాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, తగినంత బందోబస్తు, ఎన్నికల సామాగ్రి పంపిణి, రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులు, ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్టి బృందాల నియామకం, నామినేషన్ల స్వీకరణకు కార్యాలయాల గుర్తింపు వంటి అంశాలపై ఆదేశాలు ఇచ్చారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## ప్రజావాణి ఫిర్యాదులు మండల,గ్రామస్థాయిలో సైతం
# పెండింగ్లో లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ , జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఇర్యాదులను స్వీకరించారు. గతవారం ప్రజావాణి ఫిర్యాదుల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 4600 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, ఈ వారంలో ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కరించి జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారని, వీటి సంఖ్య వచ్చే వారం నాటికి 500 కు రావాలని, ఇకపై ప్రతివారం స్వీకరించే ఫిర్యాదులలో 60 రోజులకు మించిన ఫిర్యాదులు 100 కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండ రాదన్నారు. జిల్లా అధికారులు మండల,గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా



పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 18 లోగా ముఖ్య అతిథి సందేశానికి శాఖలు నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యో గులకు ఇచ్చే అవార్డులకు జాబితాను ఈనెల 20 లోగా పంపిం చాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభయానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్ ఆదేశాల మేరకు అద్దె భవనాలలో ఉండే ప్రభుత్వ శాఖ లన్ని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని, 30 ప్రభుత్వ శాఖలు అద్దె భవనాలలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగాను శాఖలలో ఖాళీ ఉన్నా చోట అద్దె భవనాలల్లో ఉన్న కార్యాలయాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులను చైతన్యం చేయాలని, రైతులందరికీ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని, వ్యవసాయ యాంత్ర పరికారణాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం సేకరణ పూర్తయినందున రైతులకు చెల్లింపులను పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అదనపు ఎస్పీ రమేష్, తదితరులు హాజరయ్యారు. కాగా ఈ సోమవారం 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.






# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**నల్లగొండ, జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** నల్లగొండ పట్టణ 21 వ వార్డు లోని , కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుడు మహమ్మద్ అఫ్జల్ ఖాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ కు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. పాతవారిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయవలసిందిగా వారిని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ కౌన్సిలర్ మారగోని గణేష్,పట్టణ కార్యదర్శి సయ్యద్ జాఫర్, మెరుగు గోపి జమాల్ ఖాద్రి, వార్డ్ అధ్యక్షులు షంశుద్దీన్, మాజీ కౌన్సిలర్ ఎస్.కె లతీష్, బోళ్ళ నరేష్, సయ్యద్ అబ్రార్, షబ్బీర్, మహమ్మద్ ఆసిఫ్,సయ్యద్ మజీద్,పాషా, సమిద్ ఫరీద్ సమి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద బోధనలు నేటి యువతకు స్ఫూర్తి దాయకం

**- నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ , జనవరి 12 (వార్తా వేదిక సూర్య):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.. నల్లగొండ లోని వీటి కాలని వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి సోమవారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ..వివేకానంద బోధనలు నేటి యువత కు



స్ఫూర్తి దాయకమని వారు ఆచరించిన మార్గం ప్రతివొక్కరికి అనుసరణీయమని.వారి ఆదర్శాలను ముందుకు తీసుకొని పోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయఎసంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్.. మాజీ చైర్మన్ ముందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయితగొని యాదయ్య, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, గంజి రాజేందర్, పెండెం ధనుంజయ, శ్యాంసుందర్, దొడ్డి రమేష్, కంకణాల వెంకటరెడ్డి, మాతంగి అమర్, పొట్టబత్తుల నాగరాజు, జెల్లా మధు, ఆవుల శ్రీకర్ సిలువేరు అమరేందర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేదీన బహిరంగ సభకు వేలాదిగా
# తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించండి

**ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి**

**హైదరాబాదులో జనవరి 25 నుండి 28 వరకు ఐద్వా 14 వ జాతీయ మహాసభలు**

**నల్లగొండ, జనవరి 12 (వార్తా వేదిక సూర్య)**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలు ఈ నెల 25 నుండి 28 తేదీల వరకు హైదరాబాదులోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా 25 వ తేదీన హైదరాబాదు నగరంలోని ఎన్టీఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు పాలడుగు ప్రభావతి తెలిపారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనం వద్ద మీడియా సమావేశం నిర్వహించి మహాసభల విజయానికి సంకేతంగా బెలూన్లను ఎగరవేశారు. ఈ




సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ..”మహిళల హక్కుల రక్షణ, సంక్షేమం, భద్రత, గౌరవం కోసం ఐద్వా నిరంతరం మిలిటెంట్ పోరాటాలను నడిపింది. పసిపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలపై జరుగు దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, వేధింపులపై రాజీ లేకుండా పోరాడింది,” అని తెలిపారు. ప్రభుత్వాలు మహిళలను రెండవ పౌరురాలిగా చూస్తున్న పరిస్థితిని తీవ్రంగా ఖండించారు. “స్త్రీ, పురుషులు సమానులే కానీ పాలక వర్గాలు మత భావాలను రెచ్చగొట్టి మహిళలను వంటింటికే పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ మనుస్మృతి మైండ్సెట్‌ను విసర్జించాలి” అన్నారు.

**ముఖ్యమైన డిమాండ్లు :**

1. 33% రిజర్వేషన్ పార్లమెంటు ഒ అసెంబ్లీలలో అమలు చేయాలి.
2. మహిళలకు పని ప్రదేశాలలో భద్రత కల్పించాలి.
3. మహిళలు, బాలికలకు పౌష్టికాహారం ഒ ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలి
4. లింగవివక్ష నిర్మూలనకు ప్రభుత్వాలు చట్టసభల్లో పురోగతి చూపాలి

మహాసభలను విజయవంతం చేయడానికి గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున మహిళలను సమీకరించనున్నట్లు తెలిపారు. కళాకారులు, మహిళా కవాతు దళాలు, సాంస్కృతిక బృందాలు మహాసభల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. “25వ తేదీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి ఐక్యతను ప్రదర్శించండి” అని ప్రభావతి మహిళలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిట్ట సరోజ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**ఆదిమూలం శంకర్ గురు స్వామి, వీరమల్ల దాసు గౌడ్ గురు స్వామి**

**చౌటుప్పల్, జనవరి 12 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ లోని వలిగొండ రోడ్ లో గల నూతన శివాలయంలో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది 8వ.రోజు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన ఇట్టగొని వెంకటేష్ శంకరమ్మ గార్ల





కుమారుడు ఇట్ట గొని విగ్నేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా శివ స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని అది మా అదృష్టంగా భావించారు. వారి కుటుంబానికి ఆ పరమశివుని ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు శివయ్య ప్రసాదించాలి అని మనసారా శివాదిక్ష మాలదారులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు వీరమల్ల దాసు గౌడ్ సన్నిధానం గురుస్వామి ఆదిమూలం శంకర్ మరియు గురుస్వాములు అంకం శ్రీను, నరసింహ చారి,తీగుళ్ల వెంకటేష్,దోటి రమేష్,దేశగోని వెంకన్న,డికొండ రాజు,దోర్నాల గజేందర్, ముప్పిడి కృష్ణ, పిట్టల సదానందం, నీళ్ల అశోక్, బద్ధం శ్రీకాంత్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి, శివ స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గృహజ్యోతి ఇంటింటికి ఉచితంగా 200 యూనిట్లు

**చౌటుప్పల్, జనవరి 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో సోమవారం రోజున ఉదయం విద్యుత్ ఉద్యోగులు తెలంగాణ రైసింగ్ లో భాగంగా గృహజ్యోతి ఇంటింటికి ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్ ఇస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రజలకు సందేహాన్ని మరియు సంక్రాంతి శుభాకాంక్షలు లేక ద్వారా తెలిపారు. ఉద్యోగులు ఆ



లేఖను ప్రతి ఇంటికి ఇచ్చుకుంటూ గృహ జ్యోతి ప్రయోజనాన్ని ప్రజలకు వివరించారు. చౌటుప్పల్ మండలంలో సుమారు 15,600 కుటుంబాలకు గృహజ్యోతి లబ్ది పొందుతున్నారని మరియు 5600 మంది వ్యవసాయానికి వినియోగదారులుగా లబ్ది పొందాలని చౌటుప్పల్ విద్యుత్ డి ఈ ఎస్ మల్లికార్జున్ తెలిపారు. అలాగే చౌటుప్పల్ విద్యుత్ డి ఈ డి ఎస్ మల్లికార్జున ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు పట్టణంలో ఇంటింటికి తిరిగి లేఖను ఆ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ విద్యుత్ ఏఈ సతీష్ లైన్మెన్ తిరుమలయ్య మిర్జా , షకీల్, నవీన్ తదితరు పాల్గొన్నారు.

# ఈఈని మిర్ర కాలువ నక్ష సమస్య వెంటనే పరిష్కారం చూపాలని కోరిన సర్పంచ్ ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆత్మకూరు (ఎం), జనవరి 12 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రం లోని వీర్ల చెరువు నుండి కొత్త చెరువు పోయే మిర్ర కాలువ వరకు పోయే కాలువను నక్ష ప్రకారం చూపించమని ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ఈఈ ని కోరారు.



అనంతరం ఈఈ వెంటనే స్పందించి త్వరలో కాల్వ సమస్య ను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,మాజీ జెడ్పిటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,కోరే. బిక్షపతి, గుండెగాని సత్తయ్య, లోడి శ్రీను, లోడి సోములు,4వ వార్డు మెంబెర్ గడ్డం సతీష్, మహ్మద్.అజీమోద్దీన్, ఎలిమినేటి.ఎలందర్,మాధ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమితులైన కొవ్వంపల్లి సత్యనారాయణ

**మహేశ్వరం వార్త వేదిక సూర్య:** బేగంపేట్ లోని హోటల్ హరిత రీసెట్ లో నూతనంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం కోసం రాష్ట్రంలోని జిల్లాల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్,మరియు నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ల తో కలిసి సలహాలు,సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ



డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, వైస్ చైర్మన్ వత్తుల నారాయణ , ప్రధాన కార్యదర్శి కప్పటి ఆంజనేయులు,తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు గారు,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొల్లపల్లి కుమార్,మహిళా అధ్యక్షురాలు అమృత , మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**చౌటుప్పల్, జనవరి 12 (వార్త వేదిక సూర్య):**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల పాలిట వరం లాంటిదని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలోని నలుగురికి మంజూరైన రూ.97 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం సర్పంచ్ తన చేతులమీదుగా పంపిణీ చేశారు. గ్రామంలోని కొంతం శ్రీనివాస్ రెడ్డికి రూ.44,500లు, ముటుకుల్లోజు శ్రీనివాసచారికి రూ.30,500 లు, వల్లబోతు స్వామికి రూ.14 వేలు, సామిడి యాదమ్మకు రూ.13వేల చొప్పున ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు శ్రద్ధగా ఉంటుందన్నారు. అనారోగ్యాలకు గురైన నిరుపేదలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ, వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, మాజీ ఉప సర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొంతం పద్మ రాంరెడ్డి, ఊదరి లింగయ్య,



వల్లబోతు కృష్ణ, కార్యకర్తలు సామిడి లింగారెడ్డి, ఊదరి పోశయ్య, వల్లబోతు లింగయ్య, గ్రామస్తులు సామిడి నర్సిరెడ్డి, ఎంగలి భీమిరెడ్డి, ఎంగలి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర కాలనీ సందర్శించిన ఈఎల్వి భాస్కర్

**కాలనీ స్థలంలో కమిటీ హాలుకు హామీ**

**అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని పరామర్శ**

**ఈఎల్వి సంస్థ వ్యవస్థాప అధ్యక్షులు భాస్కర్**

**చౌటుప్పల్, జనవరి 12 (వార్త వేదిక సూర్య):**

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర కాలనీని ఆ కాలనీవాసులతో కలిసి ఈఎల్వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ సోమవారం సందర్శించారు. ఈ



సందర్భంగా కంఠమహేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తదనంతరం కాలనీ ఖాళీ స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ కంఠమహేశ్వర కాలనీ నూతన



అధ్యక్ష,ఉపాధ్యక్షులు నోముల సత్తిరెడ్డి, అయితేగోని వెంకటేష్ గౌడ్, సహాయ అధ్యక్షులు కడమంచి రాయికల్ మరియు కాలనీ సభ్యులు యువ నాయకుడు మార్గం శివ కృష్ణ యాదవ్ కాలనీ సమస్యలు కాలనీకి సంబంధించి కమిటీ హాలు మరియు అంగన్వాడీ కేంద్రాలు గురించి వివరించారు. ఈ సమస్యలపై ఈ ఎల్ వి ఫౌండర్ భాస్కర్ సానుకూలంగా స్పందిస్తూ కాలనీ సమస్యలపై త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఆ కాలనీవాసుడైన మన్నే కృష్ణారెడ్డి అనారోగ్య సమస్య తెలుసుకొని వారిని పరామర్శించారు. వారితో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుని తగు జాగ్రత్తలు తెలిపి వారికి సమస్యకు తగు మాత్రలను త్వరలో ఎల్ వి సంస్థ ద్వారా అందజేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు మరియు స్థానిక కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో పానగల్లులో ముగ్గుల పోటీలు

**నల్లగొండ , జనవరి 12 (వార్తా వేదిక సూర్య):**

మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో పానగల్లు లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సమాజంలో మహిళలు వివక్షతకు గురి అవుతున్నారని వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుతున్న అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. మహిళలను రాత్రి షిఫ్టులలో పని చేయించొద్దని గత చట్టాలు చెప్తుంటే మోడీ ప్రభుత్వం చట్టాలు మార్చి కార్మికులను బానిసలుగా చేస్తుందని అన్నారు. జనవరి 19 న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పాల్గొన్న వారందరికీ ప్రత్యేక బహుమతులు అందజేయడం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, మహిళా యాదయ్య, ఆకిటి లింగమ్మ, గోగుల బుజ్జమ్మ, చాపల వెంకన్న, అనురాధ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందుని మాటలు ఆచరించి యువత సన్మార్గంలో నడవాలి

**మల్లం మహేష్ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**నల్లగొండ , జనవరి 12 (వార్తా వేదిక సూర్య)::**

యువత స్వామి వివేకానందుని మాటలు ఆచరించి సన్మార్గంలో ప్రయాణించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు. సోమవారం వివేకానంద జయంతి సందర్భంగా డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నల్గొండ లో హైదరాబాద్ రోడ్డు లో గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సంద ర్భంగా డి వై ఎఫ్ ఐ రాష్ట్ర ఉపధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. యువత ఆత్మవిశ్వాసంతో ఒక్క లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి, దేశభక్తిని కలిగి ఉండాలని స్వామి వివేకనంద పిలుపునిచ్చారు. ఆ వివేకానందు ని మాటల ప్రకారం డివైఎఫ్ఐ యువతను చైతన్యం చేస్తూ గంజాయి, డ్రగ్స్, మద్యానికి దూరంగా ఉండాలని అనేక అవగాహన సదస్సులు, సైకిల్ యాత్రలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. యువత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలి. త్యాగం, సేవ చేసే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ నాయకులు కత్తుల లింగస్వామి, నాతి నరేష్, వేణు, రాము, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్, వి బి జి రామ్ జీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు...

**19న నల్లగొండ బహిరంగ సభను జయప్రదం చేయండి.**

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం**

**చండూరు, జనవరి 12 (వార్త వేదిక సూర్య):**

లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తూ, విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

సోమవారం చండూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామములో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 19న నల్లగొండలో జరిగేసభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. లేబర్ కోడ్స్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం, రైతాంగం వ్యవసాయ కార్మికులు ఐక్యంగా జనవరి నెల మొత్తం పెద్ద ప్రచార క్యాంపెయిన్ చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజలను సమీకరించి సమరశీల ఉద్యమాలు చేస్తామని అన్నారు. మోడీ విధానాలు మార్చుకోకపోతే ప్రజల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను



రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు.

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు.

ఈ విధానాలపై కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ జయప్రదం చేయాలని కోరారు. గ్రామస్థాయి వరకు ప్రచార జాతలు జనవరి 19న భారీ సభతో ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేస్తామని అన్నారు. ఈనెల 19న జరిగే నల్లగొండ లో జరిగేసభకు అధిక సంఖ్యలో కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని కొండాపురం సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దతు తెలిపిన వారిలో కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్,సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ గౌడ్, కొండాపురం మాజీ ఉపసర్పంచ్ గిరి లింగస్వామి, గిరి శివ, బురకల రాజ్ కుమార్, నాగిళ్ల లక్ష్మయ్య, బురకల సైదులు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**